ఆయన ఇచ్చట చూపించినాడు. దేవుడు ఆదియందు మానవుని నేలమట్టి నుండి సృష్టించుట ఆయన పరిపూర్ణ చిత్తమై యున్నది. కాని మీరు చూడండి లైంగిక కార్యము లోపలకు తేబడుటను ఆయన అనుమతించెను. లైంగిక కార్యము ద్వారా పిల్లలు జన్మించుట ఎన్నడు ఆయన ఉద్దేశ్యము కాదు కాని అది అనుమతించబడినది. అది త్వరలోనే గతించిపోవును.


Reference:

[1] "The Reproach For The Cause Of The Word" (62-1223), par. 77-81

[2] "Testimony" (63-1128M), par. 26-29

[3] "Experiences" (52-0726), par. 5 [4] "Fellowship" (56-0212), par. E31

[5] "The Infallibility Of God's Spoken Word" (56-0404), par. E35

[6] "Why Cry, Speak" (59-1004E), par. E15

[7] "I Know" (60-0417S), par. 36

[8] "Taking Sides With Jesus" (62-0601), COD pg. 775, par. 151

[9] "The Handwriting On The Wall" (56-0902), par. E32

[10] "The Good Shepherd Of The Sheep" (57-0308), par. E11-E12

[11] "Hear His Voice" (58-1005M), par. E79

[12] "Possessing The Enemy's Gates" (59-1108), par. 35

[13] "Be Certain Of God" (59-0708E), par. E28

[14] "Shalom" (64-0119), par. 180-182

[15] "Shalom" (64-0112), par. 227-228

[16] "Questions & Answers On The Holy Ghost" (59-1219), COD pg. 432, par. 104

[17] "Does God Ever Change His Mind About His Word" (65-0418E), par. 92-98

[18] "Does God Change His Mind" (65-0427), par. 45-51



Spiritual Building Stone No. 21 (New 2014 )
from the Revealed Word of this Hour, compiled by :
Pastor. Gerd Rodewald, Friendenstr.
69, D-75328 Schomberg, Germany.



For More Free Copies, Please Contact
T. VIJAYA PRASAD , PASTOR
ASSEMBLY OF BIBLE BELIEVING CHRISTIANS
D.NO ; 4-17\2 , JERUSALEM, DUM DUM
GARDENS : NUZVID, ELURU (Dist)
Cell : 99591 40695




# ప్రతి కదలిక వెనుక దేవుడు ఉన్నాడు
# (GOD IS BEHIND EVERY MOVE)

రోమా 8:28-30 - దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పన పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్టుడగునట్లు, దేవుడెవరిని ముందుగా ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను. మరియు ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను. ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను.

దేవుడు తన సమస్త కార్యమును నెరవేర్చుటకు ఒక సమయమును మరియు కారణమును కలిగియున్నాడు. దేవుడు ఏమి చేయబోవుచున్నాడో ఆయన ఖచ్చితముగా ఎరిగియున్నాడు. మనము ఎరుగము ఆయన మనకు అనుగ్రహించుచున్నట్లుగానే దానిని మనము స్వీకరించవలెను. కాని ఆయన ఎరుగును. ఆయన దేనిని చేయవలెనని ప్రణాళిక కలిగియున్నాడో అందులో ఏ తప్పిదము ఉండదు. అది అంతయు జరుగవలెను. ఆ ఉద్దేశ్యము యొక్క నిజమైన స్వభావమును వెల్లడి చేయుటకు కొన్నిసార్లు కరుకైన మరియు కఠినమైన కార్యములు జరుగవలసియున్నది. (2 కొరింథీ 4:7-15, ప్రసంగి 3:1-8,11,14,15)

వర్షము కరుకైన, ఉరుములు, మెరుపులతో కూడిన మేఘములలో నుండి యే పుట్టునని మీకు తెలియును. మనకు వర్షము లేనియెడల మనము జీవించలేము. కాని వర్షము పుట్టుటకు కారణము ఏమిటి? తీవ్రమైన ఉరుములు, మెరుపులలో నుండియే వర్షము కురియును. ఒక విత్తనము నూతన జీవమును తెచ్చుటకు భూమి యెక్క మట్టిలో క్రుళ్ళిపోయి చనిపోవలెను.

బంగారములోని మష్టుమొత్తము పోవుటకు దానిని రెండువైపులా బలముగా కొట్టవలెను.

పిచ్చి బంగారము అని పిలువబడే ఐరన్ ఫైరేట్ అను లోహము కూడా నిజమైన బంగారము వలె ప్రకాశించును. నీవు వాటిని ఒక దానిప్రక్క మరియొకటి ఉంచినట్లయితే ఏది నిజమైన బంగారమో చెప్పలేము. కాని స్వర్ణకారుడు తన స్వంత ప్రతిబింబము ఆ బంగారములో ప్రతి బింబించు వరకు దానిని కొట్టును (1పేతురు 1:6-7).

దేవుడు జరిగించు ప్రతి కార్యముకై ఒక సమయమును మరియు ఒక ఉద్ధేశ్యమును కలిగియున్నాడు.ప్రభువును ప్రేమించువారికి మరియు ఆయన పిలిచినవారికి ఏదియు యాదృచ్ఛికముగా సంభవించదు. చూడండి, మనము ముందుగానే నిర్ణయించబడినాము (ఎఫెసీ 1:3-6). ప్రతిది దాని కొరకే సంభవించుచున్నది. ఎందుకనగా ఆయన అబద్ధమాడలేడు. అది ఆ విధముగా యుండునని ఆయన చెప్పి యున్నాడు. ప్రతి కార్యము దానియొక్క సమయము, ఋతువు మరియు దాని విధానమును కలిగియున్నది. దేవుడు ప్రతి కదలిక వెనుక ఉన్నాడు (కీర్తనలు 135:6) ప్రతి కార్యము జరుగవలసిన విధానములో జరుగుట లేదని నీవు కొన్నిసార్లు అనుకొంటావు. అది

మన ఇష్టము. శోధనలు మరియు ఆశ్చర్యరీతిగా సంభవించు కార్యములు మన యెడల సంభవించును. వాటిని బట్టి మనము ఎలా స్పందిస్తాము అని చూచుటకు అది పరీక్ష (1 పేతురు 4:12-16).

ఈ సంఘము ఒక ఉద్దేశ్యము కొరకు ఇచ్చట ఉంచబడియున్నది. ఈ సంఘము వెనుక మరియు ప్రతి భవనము వెనుక నిశ్చయముగా ఒక ఆత్మ ఉన్నది. ప్రతి దాని వెనుక ఒక ఆత్మ, ఉద్దేశ్యము మరియు లక్ష్యము ఉన్నాయి. ఈ సంఘము ఒక మానవ వ్యవస్థను ఇచ్చట గొప్పగా హెచ్చించినట్లయితే దాని ఉద్దేశ్యములు సరియైనవికావు. కాని ఆ సంఘము దేవుని రాజ్యము కొరకు ఏదో ఒకటి సాధించుటకు ఇచ్చట స్థాపించబడినట్లయితే అప్పుడు దాని ఉద్దేశ్యము మరియు లక్ష్యము రెండు సరిగాయున్నాయి. ఉద్దేశ్యములు ఆ దిశగా నడిపించబడినట్లయితే.

అచ్చట ప్రతియుగము కొరకు ఒక వాక్య భాగము ఉన్నది. అచ్చట కొంత అభిషేకము క్రిందికి దిగివచ్చినప్పుడు ఆ యుగము కొరకైన వాక్య భాగమును చూపించును. మనము ఈ రోజు ఎచ్చట యున్నామో చూడండి. మనము ఏమి చేయవలసియున్నదో చదవండి. అప్పుడు మనము ఎంత దూరమున ఉన్నామో మీరు తెలిసికొనగలరు. ఒకే కార్యము మిగిలియుండుటను నేను చూచుచున్నాను. అది ఏ సమయములోనైనా సంభవించే ప్రభువైన యేసు యొక్కరాకడ. సంఘము కొరకైన ఎత్తబాటు. మనము ఆయనను మధ్యాకాశములో కలుసుకోవలసియున్నది. ఆయన చేస్తానని వాగ్ధానము చేసిన రీతిగా ఈ కార్యములు ఇప్పుడు ఈ దినమందు సంభవించవలసియున్నవి. అవును, దేహము మరియు ఆత్మ కొరకైన స్వస్థత ఉన్నదని దేవుని వాక్యము బోధించుటను నేను విశ్వసిస్తున్నాను. అది మాత్రమే కాదు గాని, దేవుడు వెనువెంట జరుగుచూ వచ్చే అద్భుత కార్యములు మరియు సూచక క్రియల చేత వాక్యమును రుజువు చేయును. దేవుడు కొన్నిసార్లు మనలను శిక్షించుటకు సాతానును అనుమతించునని నేను అంగీకరించుచున్నాను (హెబ్రీ 12:5-11). అది నిజము. ఆ శిక్ష కొనసాగుచున్నపుడు నీవు దేవుని యొద్దకు తిరిగి వస్తావు. నీ తండ్రియైన దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడు అది సత్యము.

క్రైస్తవ అనుభవము యధావిధిగా మరియు సంపూర్ణముగా విశ్రాంతిపైన ఆధారపడియున్నది (హెబ్రీ 4:1-3). ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్ధకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును (మత్తయి 11:25-30). నీవు క్రీస్తు యొద్దకు వచ్చు వరకు ప్రతి దానితో ఎగురగొట్టబడినావు. అప్పుడు సమస్తము సమాప్తమయినది. ఇప్పుడు క్రీస్తులో పరిపూర్ణముగా విశ్రమించుచున్నావు. ఏమి వచ్చినా, లేక వెళ్ళిన అది పట్టించుకొనవలసిన విషయము కాదు. కాపరి మీదుగా రాకుండా మనలను ఏదియు తాకజాలదు. ఆయన దానిని అనుమతించ వలసియున్నది.

"దేవుని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" అని బైబిల్ చెప్పియున్నది. అది మొదటిగా కాపరి మీదుగా రావలెను. నేను ద్వారమును అని ఆయన చెప్పెను (యోహాను 10:1-5). నేను దానిని అంగీకరించకుండా ఏదియు లోనికి రాలేదు (యోహాను 6:44). దేవుడు ఏదైనా అనుమతించినప్పుడు, అది నీ మంచి కొరకే





పనిచేయును. వ్యాధి కూడా ఆ విధముగానే వచ్చును. నిశ్చయముగా, గొప్ప సాక్ష్యమును చూపుటకు దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడు. నీవు ముందుకు కొనసాగుటకు ఒక దానిని నీకు ఇస్తాడు. సమస్తమును మేలు కొరకే సమకూడి జరుగును (రోమా 8:28-30). ఏదియు నీకు హానిచేయదు. దేవుడు దానిని అనుమతించితేనే గాని ఏదియు నీ యొద్దకు రాదు.

దేవుడు ఒక వ్యక్తిలోనికి లేక వ్యక్తులలోనికి, సమాజములోనికి, ఒక పురుషుడు లేక స్త్రీలోనికి ఎప్పుడైతే వస్తాడో, అప్పుడు ఆయన సన్నిధిని రుజువు చేయును. ఆయన అచ్చట ఉన్నాడని దేవుడు రుజువు చేయును. ఎప్పుడైతే దేవుడు వస్తాడో, సహజాతీతమైన సూచనలు ప్రత్యక్షమవుట ప్రారంభమవును. ఈ వ్యక్తి మారిన వ్యక్తి అవుతాడు. వారు ముందు ఉండిన రీతిగా ఉండరు. పాపము వారి జీవితము నుండి అదృశ్యమైపోయినది. భయము మరియు సందేహము మరియు నిరుత్సాహము అదృశ్యమైపోయినవి. వారు దృఢంగా, స్థిరముగా ఉంటారు. బ్రదికినా లేక చనిపోయినా అది క్రీస్తే (రోమా 14:8) . ఏది వచ్చినా లేక ఏది పోయినా వారు పట్టించుకొనరు. ఏదియు వారిని కదిలించలేదు. వారు ముందుకు కొనసాగుతారు. ఆ కీలకమైన గడియలు మనలను ఆ పవిత్రమైన ఇసుకమేటల మీదికి నెట్టును. అది బైబిల్‌లో ఉన్నది. జ్ఞాపకముంచుకొనుము. ఆపద ఎంత గొప్పదైనప్పటికీ అది పట్టించుకొనవలసిన విషయము కాదు. దేవుడు తన పనిని నీతో ముగించనంత వరకు సాతాను నీ జీవమును తీసుకొనలేడు. దేవుడు దానిని అనుమతించితేనే గాని ఏదియు నీకు సంభవించదు,.. దేవుడు దానిని అనుమతించితేనే గాని ఏ కీడుయు నీకు సంభవింపదు. నీ మేలు కొరకే ఆయన పనిచేయుచున్నాడు. మనము ఆలోచన చేద్దాము. ప్రపంచమును నాశనము చేయుటకు జలప్రళయము వచ్చినప్పుడు అది నోవహును నాశనము చేయలేక పోయినది. నోవహు నాశనము చేయబడలేడు. ఎందుకనగా అతడు చేయుటకు దేవుడు ఒక పనిని కలిగియుండెను.

ఈ గ్రుడ్డివాడు అచ్చట కూర్చొనియున్నాడు, యేసు మరియు ఆయన శిష్యులు వస్తున్నారు. యేసు వారికి ఒక చిన్న పాఠమును ఇచ్చట బోధించినాడు అని నేను తలంచుచున్నాను. వారు ఈ పేదవాడైన గ్రుడ్డివానిని చూచినప్పుడు మంచిది. ఎచ్చటో పాపము దాని వెనుక నిశ్చయముగా జరిగెను అని వారు తలంచినారు. ఒక వ్యక్తికి ఏదైనా సంభవించుట మనము చూచినప్పుడు అతను పాపము చేశాడు, ఎచ్చటో అతను దేవుని చిత్తము నుండి వైదొలగినాడు" అని మనము ఎల్లప్పుడు అంటాము. సహోదరుడు క్రీశ్ స్థంభమును గుద్దినప్పుడు, అతను ఎచ్చటో ప్రభువు యొక్క చిత్తమునుండి వైదొలిగినాడు అని ఎవరో ఒకరి ఆలోచన. తుపాకీ నా మీద పేలినప్పుడు అతను ప్రభువు చిత్తము నుండి వైదొలిగినాడు అని అంటారు. సహోదరుడు నెవిల్ కారును గుద్దినప్పుడు "అతడు ప్రభువు చిత్తమునకు వెలుపట ఉన్నాడు" అని అంటారు. అది ఖచ్చితముగా నిజము కాదు. లేదు అయ్యా అది కాదు, దేవుడు అటువంటి కార్యములను అనుమతించును (సామెతలు 16:4).

ఆయన ఇంకను మన జీవిత పరిపాలకుడు అని మనము ఎరుగునట్లుగా కొన్నిసార్లు దేవుడు మనలను శ్రమకు గురిచేయవలసి వచ్చును. ఆయన మనలను అనుమతించినందు వలననే మనము ఇచ్చట ఉన్నాము. మనము ఇక్కడ యుండుట దేవుని కృపయైయున్నది. మనము తప్పక ఆయనను సేవించాలి (యెహోషువ 24:15). తూర్పు దేశాలలో, వారు ఎలా గొఱ్ఱెల పట్ల శ్రద్ధ వహిస్తారంటే,

రాత్రివేళ కాపరి గొఱ్ఱెలన్నిటిని దొడ్డిలోనికి తోలుకొని వస్తాడు. ప్రతి ఒక్కటి లోనికి వచ్చిందో లేదో అని చూచుటకు ప్రతి ఒక్క గొఱ్ఱెను లెక్కిస్తాడు. ఒక్కటి తప్పిపోయినట్లైతే, అతడు రోజంతయు వాటిని ఎక్కడెక్కడ మేపియున్నాడో ఆ ప్రాంతములకు వెళ్ళి తప్పిపోయిన దానిని కనుగొని, తన భుజముల మీద వేసుకొని దానిని దొడ్డిలోనికి తెస్తాడు, అంతవరకు అతడు విశ్రమించడు. గొఱ్ఱెలన్నియు దొడ్డిలోనికి వచ్చిన తరువాత, అప్పుడు కాపరి ఆ ఖాళీలో పడుకొంటాడు. అతడు గొఱ్ఱెల దొడ్డికి ద్వారమైయున్నాడు. (యోహాను 10:1-10). అచ్చట మరొక మార్గము లేదు అది ఒక గొఱ్ఱెల దొడ్డి. దానికి పై భాగము ఉన్నది. ఏదియు కాపరిని దాటితేనే గాని లోనికి ప్రవేశించలేదు.

మనము ఆయన ఆశీర్వాదకరమైన కాపుదలలో ఉండుట ఎటువంటి ఉపశమనము. దానిని ఎరుగుట ఎటువంటి రమ్యమైన కార్యము. ఆయన ద్వారమగుచున్నప్పుడు, అచ్చట నీకు ఏ హానియు సంభవించదు. అది ఏదైయున్నప్పటికి పట్టించుకొనవలసిన విషయము కాదు. అది అంతయు కాపరి ద్వారా లోనికి రావలసియున్నది. అది రోగమైనట్లయితే, అది నీ దిద్దుబాటు కొరకై వచ్చియుండవచ్చు. నీ శత్రువుకు వ్యతిరేకముగా ఒక సాక్ష్యము కొరకై వచ్చియుండవచ్చు. క్రీస్తు నామము హెచ్చింపబడుటకై వచ్చి యుండవచ్చు. ఆయన అనుమతించితే గాని ఏదియు నీ యొద్దకు రాదు. ఆయన గొఱ్ఱెల దొడ్డికి ద్వారమై యున్నాడు.

నిన్ను ఆయన దొడ్డిలో నుండి బయటకు తీసుకొని వెళ్ళుటకు ప్రయత్నించువారు దొంగలు మరియు చెడ్డవారు. కాని వారు నీ దగ్గరకు రాలేరు. నీవు ఆయన గొఱ్ఱెల దొడ్డిలో ఉన్నట్లయితే ఏదియు నిన్ను చికాకు పరచలేదు. ఎందుకనగా ఆయనే స్వయముగా ద్వారముగా ఉన్నాడు. మరియొక మార్గము లేదు. ప్రతిదియు ఆయన వలన అనుమతించబడవలెను (2కొరింథీ 4:15). ఆ చిన్నవారిని ఏదియు చికాకు పరచదు. ఆమె దానిని చూచుకొనును. ఏదియు నిన్ను చికాకు పరచబోదు. దేవునిని వాక్య ప్రకారముగా విశ్వసించుటకు భయపడవద్దు. విశ్రాంతిగా ఉండి, విశ్వాసము కలిగి, నమ్ముము. ఆయన నిన్ను కావలి కాయుచున్నాడు. నిన్ను చికాకు పరచడానికి ప్రయత్నించుచున్న దేనినైనను ఆయన విచ్ఛిన్నము చేయును. అది నీపైన దాడిచేయవచ్చు. కాని అది నీకు హానిచేయలేదు. సమస్తమును ఆయన అనుమతించవలసినదే. ప్రభువును ప్రేమించుచున్న వారికి సమస్తమును మేలు కొరకే సమకూడి జరుగుచున్నవి. మరేమిటో కాదు. ఏ హానియు నీకు సంభవించదు.

దేవుడు ఆందోళనలను సంఘము లోనికి అనుమతించును. దేవుని యొద్దకు వచ్చు ప్రతి కుమారుడు మొదట పరిశోధింపబడి, పరీక్షింపబడి రుజువు చేయబడవలెను. (హెబ్రీ 12:4-11). ఆయన వ్యాధి చేత నిన్ను మొత్తును. నిన్ను పరీక్షించుటకు, నీవు అబ్రహాము యొక్క నిజ సంతానమని ఈ లోకమునకు చూపుటకు, నిన్ను రుజువు చేయుటకు ఆయన రోగములను నీ మీదకు రానిచ్చును. ఆయన విపత్తులను అనుమతించును. స్నేహితులు నీకు వ్యతిరేకముగా లేచుటకు ఆయన అనుమతించును. ఆయన సమస్తమును అనుమతించును. నిన్ను శోధించుటకు అపవాదిని విడిచిపెడతాడు. ఆయన సమస్తము చేస్తాడు కాని ప్రాణము తీయడు. ఆయన నిన్ను శ్రమల పడక మీద పరుండబెడతాడు. నీ పొరుగువారు నీకు వ్యతిరేకముగా లేచుటకు ఆయన అనుమతిస్తాడు. నీకు





వ్యతిరేకముగా సంఘము లేచుటకు ఆయన అనుమతిస్తాడు. ఆయన ఏదైనా చేయగలడు. ఆలాగు చేయుట దేవుని చిత్తమైయున్నది. అది మనకు బంగారము కంటే అమూల్యమైనదని మనకు బోధించబడినది (1 పేతురు 1:3-9).

“నేను ఎందుకు జబ్బుపడ్డాను? అని కొన్ని సార్లు నీవు అంటావు. అది ఆయన మహిమ కొరకై యుండవచ్చు. ఒకసారి వారు గ్రుడ్డివానిని దాటిపోవుచుండగా “ఈ వ్యక్తి లేక అతని తల్లిదండ్రులు పాపము చేశారా? అని శిష్యులు అడిగారు (యోహాను 9:1-41). అప్పుడు యేసు ఈ విషయములో ఈ వ్యక్తి గాని, అతని తల్లిదండ్రులు గాని పాపము చేయలేదు. కాని దేవుని క్రియలు ప్రత్యక్ష పరచబడు నిమిత్తము ఈలాగు జరిగెను” అని అనెను.

దేవుడు తన పిల్లలను ఏవిధముగా చివరి క్షణాల వరకు వెళ్ళనిస్తాడో చూచుటకు వింత కాదా? ఓ, నీ ప్రతిస్పందనలను చూచుటకు ఆయన కొన్నిసార్లు దానిని అనుమతిస్తాడు.” మనము దేవుని శిక్షను సహించలేకపోతే, మనము అక్రమ సంతానమేగాని దేవుని కుమారులము కాము “అని బైబిల్ చెప్పచున్నది. మనము దేవుని ఆత్మ వలన జన్మించినాము. దేవుని యందు మన విశ్వాసము ఆయన వాక్యమును పట్టుకొనును. ఆయన వాక్యమునకు అతుక్కొని యుండును. అచ్చటనే అది పట్టుకొనును. “ఆమె పాతకాలపు మనిషి, అతనివైపు చూడండి ఒకప్పుడు అతను ఎలా ఉండేవాడో” అని ఎవరైనా ఎప్పుడైనా నిన్ను ఎగతాళి చేస్తే” మంచిది. అవి తొలిదినాలలో కలుగు కష్టములు” అని గుర్తుంచుకో. ఆ హింస నీకు మంచిది. అవి తొలిదినాలలో కలుగు కష్టములు.

ఓ, అవును. ఆయన సిలువలను, కూడళ్ళను, అత్యంత కీలక నిర్ణయములను తీసుకొను పరిస్థితులను అనుమతించును. ఆయన సేవ నిమిత్తము మనలను సంపూర్ణులుగా చేయుటకు ఆయన ఎల్లప్పడు ఆలాగు చేయును. అవి సంభవించుటకు ఆయన అనుమతించును. నీవు దానిని అర్థము చేసుకొనలేవా? ఆయన నిన్ను ఏ పిలుపు కొరకై పిలిచాడో, దాని నిమిత్తము నిన్ను పరిపూర్ణునిగా చేయుటకు ఆయన దానిని చేయును. అవి తొలిదినాలలో కలుగు కష్టములు. ఆయన దానియేలు విషయములో ఆలాగు చేశాడు. నీకు తెలియునా? ఆయన హెబ్రీ పిల్లలకు మండుచున్న అగ్నిగుండములో ఆలాగు చేశాడు. (దానియేలు 3). మండుచున్న అగ్ని గుండము ఏమి చేసినది? వారిని బంధించిన బంధకములను ఆ మండుచున్న అగ్ని గుండము తెంచివేసినది. అగ్ని గుండము చేసినదంతా అదియే. ఆ బంధకములను కాల్చితెంచుటయే. మనలను బంధించిన లోకపు బంధకములను తీసివేయుటకై కొన్నిసార్లు కఠినమైన శ్రమలు అవసరమగును (1 పేతురు 4:1-2). దేవుడు కొన్నిసార్లు మనకు ఒక చిన్న శ్రమను అనుమతించును. (1 కొరింథీ 10:12-13). నిన్ను ఈ లోకములో నుండి వెలుపలికి తెచ్చుటకు, మనము ఏమి చేయుదుమో చూచుటకు ఆయన దానిని అనుమతించును. లేక మరియొక మాటలో చేప్పాలంటే ఆ సంస్థ నుండి నిన్ను బయటికి తీసుకొని వచ్చుటకు ఆయన నీకు చిన్న శ్రమను అనుమతించును. మెథడిస్టు సంఘము లేక బాప్టిస్ట్ లేక పెంతెకొస్తు సంఘము మాత్రమే సంఘము అనే భావనను తీసివేయుటకు దానిని అనుమతించును. వారు కలిగియున్న గుంపు మాత్రమే అసలైన గుంపు అని భావిస్తారు. నా సంఘము విశ్వసించినట్లుగా

మీరు విశ్వసించనట్లయితే మీకు దేవుని యందు నమ్మకమే లేదు అని భావిస్తారు. ఈ భావనలన్నీ తీసివేయుటకు దేవుడు కొన్నిసార్లు చిన్న చిన్న శ్రమలను అనుమతించును. నీ కుమార్తె జబ్బు పడవచ్చు. మరణ సమయమున ఏదైనా జరగవచ్చు. నీ యొద్ద నుండి ఎవరైనా తీసివేయబడవచ్చు . అది ఏమిటి? ఏమి చేస్తుంది? నిన్ను విచ్ఛినము చేయుటకు, నీ కళ్ళు తెరిపించి, ఒక దానిని చూపించుటకు ఇవి సంభవించును. నీవు విమర్శించుటకు వచ్చి యుండవచ్చు. నిన్ను బంధించిన ఆ లోక బంధకము లన్నిటిని తెంచివేయుటకు దేవుడు బహుశా ఆ శ్రమలను అనుమతించి యుండవచ్చును.

అది నదిలో మునిగిపోవుచున్న వ్యక్తివలె యున్నది. నది నీళ్ళను ఆ వ్యక్తిలో నుండి బయటకు తీయుటకు ముందు ఆ వ్యక్తిని నదిలో నుండి బయటకు తీయవలెను. అది సత్యము. నీవు అతనిని ముందుగా నదిలో నుండి బయటకు తీయవలెను. తరువాత అతనిని నది నీళ్ళను కక్కించవలెను. కొన్ని సార్లు దేవుడు ఆ విధముగా పనిచేయును. దేవుడు మన జీవితములో మనలను కొన్నిసార్లు కూడళ్ళ వద్ద, అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకునే పరిస్థితులలో నిలబెట్టును. దేవుని వాక్యమైన ఆ వాగ్ధానములపైన నిలబడుము. ఎందుకనగా అవి ఎన్నడు విఫలమవవు. నీ భవిష్యత్తు ఆయన చేతిలో ఉన్నది. వారు నిలబడినట్లుగా నిలబడుము. విడిచిపెట్టవద్దు (యోబు 23:14). నీతిమంతుడైన, పరిపూర్ణుడైన యోబును చూడుము. దేవుడు అతనిపైకి అపవాదిని మరియు కీడును అనుమతించాడు. అతనిని శిక్షించినాడు. అతని ఆత్మను సంపూర్ణమైనదిగా చేయుటకు సమస్తమును అనుమతించినాడు. దేవుడు తన ప్రణాళికను చిత్తమును నెరవేర్చుటకు, చాలా సార్లు దెయ్యపు ఆత్మలను వాడుకుంటాడు. (కీర్తనలు 105:17-19, సామెతలు 16:2-4, యోబు 1:6-22, 2:1-10). కాని ప్రజలు ఆయన పరిపూర్ణ చిత్త ప్రకారముగా నడువనట్టైతే, ఆయన నిన్ను ఆలాగు నడుచుటకు అనుమతిస్తాడు కాని అది ఆయన అనుమతిపూర్వక చిత్తము. గమనించండి. ఆయన దానిని అనుమతించును. కాని ఆయన పరిపూర్ణ చిత్త ప్రకారముగా ఆయన మహిమార్ధమై ఆయన దానిని పని చేయునట్లుగా చేస్తాడు.

ఆదిలో జరిగినట్లుగా పిల్లలు భూమిపైన, లైంగిక వాంఛ ద్వారా జన్మించుట దేవుని పరిపూర్ణ చిత్తము కాదు. (ఆదికాండము 1:26-28). లేదు అయ్యా! దేవుడు మానవుని భూమి యొక్క మట్టిలోనుండి సృష్టించినాడు జీవ వాయువును అతని లోనికి ఊదినాడు. అతను జీవాత్మ ఆయెను. ఆయన ఆ మానవునిలోనుండి అతనికి సాటియైన సహాయమును తీసి అతనికి ఒక భార్యగా తయారు చేసెను. అది దేవుని యొక్క ప్రథమ మరియు అసలైన చిత్తము. కాని పాపము ప్రవేశించినప్పుడు, ఆ కార్యమును చేసినప్పుడు, అప్పుడు ఆయన మానవుడు చట్ట ప్రకారముగా వివాహము చేసుకొని, ఆమె ద్వారా పిల్లలను కనుటకు అనుమతించెను. "విస్తరించి భూమిని నిండించమనెను. నీవు చేయవలసిన విధానము అదియే. కాని అది ఎన్నడు ఆయన పరిపూర్ణ చిత్తము కాదని నీవు తెలుసుకొనుము. నిర్గమ 19వ అధ్యాయములో దేవుడు ఇశ్రాయేలు ప్రజలు ధర్మశాస్త్రమును తీసుకొనుటకు అనుమతించెను. కృప వారికి ఇది వరకే ఒక ప్రవక్తను, అగ్ని స్తంభమును, బలి అర్పణయైన గొఱ్ఱెపిల్లను, విడుదలచేయు శక్తిని ఇచ్చెను. కాని వారు ధర్మశాస్త్రము కొరకు మొఱ్ఱపెట్టిరి. అది దేవుని చిత్తము కాదు. కాని అది చొప్పించబడినది. ఎందుకనగా మానవుడు దానిని కోరినాడు. వారు కోరుకొనిన ధర్మశాస్త్రము





ద్వారానే వారు శపించబడిరి. దేవుని చిత్తమును కలిగియుండుటయే శ్రేష్టమైన కార్యము. అదియే ఆయన మనకు బోధించినది" నీ చిత్తము నెరవేరును గాక, నీ రాజ్యము వచ్చునుగాక, (మత్తయి 6:9-15) మనలను మనము తప్పని సరిగా ఆయన చిత్తమునకు, వాక్యమునకు సమర్పించుకొనవలెను. దానిని ప్రశ్నించవద్దు. దానిని విశ్వసించుము దాని చుట్టూ మార్గమును కనుగొనుటకు ప్రయత్నించవద్దు. అది ఏలాగు యున్నదో అలాగే నమ్ముము. చాలా మంది దాని చుట్టూ తిరుగుటకు, మరొక మార్గమును కనుగొనుటకు ప్రయత్నిస్తారు. నీవు ఎప్పుడైతే ఆలాగు చేస్తావో, నీవు వెలుతూనే యుంటావు. దేవుడు నిన్ను దీవించుటను చూస్తావు. కానీ నీవు ఆయన అనుమతిపూర్వక చిత్త ప్రకారము గానే పనిచేయుచుండుట కనుగొంటావు. ఆయన దైవిక మరియు పరిపూర్ణ చిత్త ప్రకారముగా కాదు. నేను చెప్పిన ప్రకారముగా, ఆయనే దానిని అనుమతించును. కాని ఆయన పరిపూర్ణ చిత్తప్రకారముగా కాదు కాని ఆయన పరిపూర్ణ చిత్తము ఘనపరచబడునట్లుగా దానిని ఆయన పనిచేయించును. లైంగిక వాంఛ ద్వారా పిల్లలను కనుటవాటిలో ఒకటి.

కావున ఆయన చెప్పిన దాని విషయములో దేవుడు ఎన్నడు తన మనస్సును మార్చుకొనడని మనము నిజముగా నమ్ముచున్నాము. ఆయన ఎల్లప్పుడు దానిని సత్యముగానే ఉంచును. కాని ఆయనకు ఒక అనుమతి పూర్వక చిత్తము ఉన్నది. ఇప్పుడు అచ్చటనే సమస్య ఉన్నది. మనము దేవుని అనుమతి పూర్వక చిత్త ప్రకారముగా పనిచేయుటకు ప్రయత్నిస్తాము. ఆయన దానిని అనుమతించును. అది సరియైనది కానప్పటికీ మనము ఆయన అనుమతి పూర్వక చిత్త ప్రకారముగా పనిచేసినప్పుడు, ఆయన దానిని తన పరిపూర్ణ చిత్తము మహిమ పరచబడునట్లుగా సమకూర్చి జరిగించును.

మీరు చూడండి. గొప్ప ఆత్మ స్వరూపియైన తండ్రియైన దేవునిలో గుణలక్షణములు ఉన్నాయి (యోహాను 4:24). ఇప్పుడు ప్రదర్శించబడిన వాటిని మీరు చూచినట్లయితే అవి దేవుని గుణలక్షణములై యున్నవి. ఆయన ఒంటరిగా నివసించేవాడు. ఆయన దేవుడుగా కూడా లేడు, దేవుడు అనగా ఆరాధనకు పాత్రుడు. ఆయన గొప్ప నిత్యుడైన వాడు. తండ్రిగా, రక్షకునిగా మరియు స్వస్థపరచు వానిగా ఉండు గుణలక్షణములు ఆయనలో ఉన్నాయి. ఆయన తండ్రిగా యుండవలసి యున్నది. ఎందుకనగా ఆయన తండ్రియని అది రుజువు చేయుచున్నది. కాని ఆయన ఒంటరిగా నివసిస్తున్నాడు. ఆయన అక్షయుడు. ఇప్పుడు ఆయన గుణలక్షణములు ప్రదర్శించబడవలెను. ఇప్పుడు ఆయన రక్షకునిగా ఉండవలెయునన్న ఒకటి తప్పిపోవలసియున్నది. దేవుడు దేనిని ఉద్దేశ్యపూర్వకముగా కోల్పోయి, తరువాత దానిని విమోచించడు. అది ఆయన గొప్ప పరిశుద్ధతకు మరియు ఆయన గొప్ప తీర్పుకు తగదు. కాని ఆయన మానవుడ్ని మంచి చెడులు తెలిసిన వ్యక్తిగా చేశాడు. మానవుడు పడిపోతాడని దేవునికి తెలియును. అప్పుడు ఆయన పడిపోయిన మానవుడ్ని తిరిగి విమోచించుటకు ఆయనే స్వయముగా శరీరధారి అయ్యెను. ఆ కారణము చేతనే యేసు, ఇమ్మానుయేలుగా ఉన్నాడు (మత్తయి 1:21-23). దేవుడు రాకుండా మరియొక వ్యక్తిని పంపినట్లయితే అది అప్పుడు న్యాయముగా ఉండదు. దేవుడే స్వయముగా వచ్చి ఆ స్థానమును తీసుకొనవలసి యున్నది. దేవుడు ఆత్మ స్వరూపిగా వచ్చి ఆ స్థానమును తీసుకొనలేడు. దేవుడు తన సొంత సృష్టియైన కుమారుని శరీరములో శరీరధారి కావలసియుండెను (1 తిమోతీ 3:16, ఫిలిప్పీ 2:5-11).